క్లుప్తంగా

సుబ్రహ్మణ్యం, జాన్ వెస్లీలకు ఘన నివాళులు



నెహ్రూనగర్: దివంగత మహానేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డితో పాటు హెలికాప్టర్ ప్రమాదంలో అసువులు బాసిన అధికారులు సుబ్రహ్మణ్యం, జాన్‌వెస్లీ చిత్రపటాలకు అంబేడ్కర్ భవన్‌లో దళిత సంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్‌కుమార్, రిటైర్డ్ డీఐజీ (స్టాంప్స్) చావలి బాలస్వామి, ఉద్యోగ సంఘ నాయకులు మేడిద బాబూరావు, తలకాయల అశోక్, నల్లపు నీలాంబరం, దారా హేమప్రసాద్, పి. రమణ, కోడిరెక్క కోటిరత్నం, మేకతోటి రాజశేఖర్, శాంతిరాజు, వెంకటరమణ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య వాహనాల ప్రారంభం



నెహ్రూనగర్: నగరంలో మెరుగైన పారిశుద్ధ్య పనులు నిర్వహణకు గానూ కొత్త వాహనాల్ని కొనుగోలు చేసినట్లు నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పేర్కొన్నారు. నాలా మ్యాన్ వెహికల్స్, వాటర్ స్ప్రింక్లర్స్, హైడ్రాలిక్ స్కై లిఫ్ట్, జెట్టింగ్ వాహనాల్ని శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర ప్రజల ఆరోగ్య రక్షణకు నగరపాలక సంస్థ పాలకవర్గం కట్టుబడి ఉందని తెలిపారు. కార్మికుల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని ఎస్‌క్యాప్ నిధులతో నూతన వాహనాల్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. పాలక వర్గం ఏర్పడ్డాక చేపట్టిన ప్రజోపయోగ కార్యక్రమాలతో జాతీయ స్థాయిలో గుంటూరు నగరపాలక సంస్థకు అత్యుత్తమ ర్యాంకులు వస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో ఎస్ఈ భాస్కర్, ఈఈ కొండారెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ భాను ప్రకాష్, కార్పొరేటర్లు మహమ్మద్ అబిద్ బాషా, వైఎస్సార్ సీపీ నాయకులు సాదు రాజేష్, గేదెల రమేష్, గులాం రసూల్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

5న శుభాంజలి సంగీత విభావరి

పాత గుంటూరు: ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం అమరావతి రోడ్డులోని అన్నదాన సమాజం ఆడిటోరియంలో దేశభక్తి, మధుర గీతాల సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు శ్రీ శుభాంజలి కళావేదిక అధ్యక్షుడు మేకల పురుషోత్తమ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో పలువురు గాయకులు పాల్గొని పాటల్ని ఆలపిస్తారని పేర్కొన్నారు.

శ్యామలానగర్ రైల్వే గేటు వద్ద యువకుడి ఆత్మహత్య

లక్ష్మీపురం: శ్యామలానగర్ గేటు వద్ద యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం చోటు చేసుకుంది. రైలు పట్టాలపై మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో ఘటనా స్థలానికి రైల్వే జీఆర్పీ పోలీసులు చేరుకున్నారు. స్థానికుల్ని విచారించగా మృతుడు తారకరామానగర్ 1వ లైనుకు చెందిన గంపదాసుల శివకుమార్ (24)గా తెలిసింది. కూలీ పనులు చేసుకుంటూ నిత్యం మద్యం తాగుతుంటాడని, మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. శివకుమార్‌కు భార్య, పిల్లలు ఉన్నారు. రైల్వే జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు.

న్యూ గుంటూరు రైల్వేస్టేషన్ వద్ద మరొకరు...

న్యూ గుంటూరు రైల్వేస్టేషన్ వద్ద రైలు పట్టాలపై సుమారు 50 సంవత్సరాల వయస్సున్న వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం మేరకు రైల్వే జీఆర్పీ పోలీసులకు వచ్చిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తిగా గుర్తించి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు. సమాచారం తెలిసిన వారు రైల్వే జీఆర్పీ సీఐ గంగా వెంకటేశ్వర్లు, సెల్ 9059660330ను సంప్రదించాలి.

ప్రభుత్వ మహిళా కళాశాలలో వసతి గృహ ప్రారంభోత్సవం

గుంటూరు ఎడ్యుకేషన్: సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో క్రేన్ గ్రూపు సంస్థల వ్యవస్థాపకుడు గ్రంధి సుబ్బారావు–లక్ష్మీనరసమ్మ పేరుతో నిర్మించిన నూతన వసతి గృహాన్ని శనివారం ప్రారంభించారు. క్రేన్ ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన రెండు అంతస్తుల విద్యార్థినుల వసతి గృహాన్ని క్రేన్ గ్రూపు సంస్థల చైర్మన్ జీవీఎస్ఎల్ కాంతారావుతో కలసి పోలా భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా కళాశాలలో చదువుతున్న విద్యార్థినుల కోసం సకల సౌకర్యాలతో నూతన వసతి గృహ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించిన గ్రంధి వెంకట సత్యలక్ష్మీ కాంతారావు ధన్యజీవులని అన్నారు. దాత జీవీఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల స్ఫూర్తితో నిజాయతీగా సేవలందించే సంస్థలకు తమ ఆర్థిక సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు.



స్వామి థియేటర్ వద్ద నివాళులు అర్పిస్తున్న డొక్కా మాణిక్య వరప్రసాద్, నేతలు



కోర్టు ప్రాంగణంలో అన్నదానంలో పోలూరి వెంకటరెడ్డి, న్యాయవాదులు



కొత్తపేటలో పేదలకు అన్నదానం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న భీమనాథం భరత్‌రెడ్డి



56వ డివిజన్‌లో నిర్వహించిన అన్నదానంలో మేయర్ కావటి

విలువలు, విశ్వసనీయతకు నిలువెత్తు రూపం వైఎస్సార్

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్
- వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వాడవాడలా ఘన నివాళి



పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యేలు



మిర్చి యార్డులో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, యార్డు చైర్మన్ రాజనారాయణ



యూనివర్సిటీలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీసీ, సిబ్బంది

పట్నంబజారు: విలువలు.. విశ్వసనీయతకు నిలువెత్తు రూపం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ చెప్పారు. మహానేత వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం బృందావన్ గార్డెన్స్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, షేక్ మొహమ్మద్ ముస్తఫా, నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, పార్టీ సీఈసీ సభ్యులు తాడిశెట్టి మురళీమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమాలు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ ఫీజురీయింబర్స్‌మెంట్, ఆరోగ్య, 108 వంటి మహోన్నత పథకాల రూపకర్త వైఎస్సార అని కీర్తించారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకుని వెళ్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ పేదల పక్షపాతి అని, విద్యా, వైద్యాన్ని వారి దరిచేర్చిన మహోన్నతమైన వ్యక్తిత్వమని కొనియాడారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చెరగని అభిమానం సంపాదించిన నేత వైఎస్సార్ అని పేర్కొన్నారు. నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాల్ని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో సీఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. సీఈసీ సభ్యులు తాడిశెట్టి మురళీమోహన్ మాట్లాడుతూ బడుగుబలహీనవర్గాలకు తామున్నామనే ధైర్యం కల్పించిన ముఖ్యమంత్రులు వైఎస్సార్, వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, డాక్టర్ వై.షేక్, మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గనిక ఝాన్సీ, జాన్‌బాబు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

మిర్చి యార్డులో భారీ అన్నదానం

కొరిటెపాడు(గుంటూరు): దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని శాసన మండలి సభ్యుడు లేళ్ల అప్పిరెడ్డి, యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ పేర్కొన్నారు. గుంటూరు మిర్చి యార్డులో వైఎస్సార్ 14వ వర్ధంతి వేడుకల్ని శనివారం నిర్వహించారు. యార్డు ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ అన్నదానాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ షేక్ సజీల, యార్డు వైస్ చైర్మన్ షేక్ మాబు సుభాని, యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి, పాలకవర్గ సభ్యులు, యార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సారథి డాక్టర్ వైఎస్సార్

సహకార రంగానికి పునరుజ్జీవన ప్రదాతగా రైతు బాంధవుడు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి చరిత్రలో నిలిచిపోతారని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈవో టి.కృష్ణవేణి స్పష్టం చేశారు. బ్రాడీపేటలోని బ్యాంక్ పరిపాలన కార్యాలయంలో వైఎస్సార్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సహకార ఉద్యోగ సంఘాల నాయకుడు కె.బాలాజీ ప్రసాద్, డీజీఎంలు ఫణి, మాధవి, అజయ్ కిశోర్, జ్యోత్స్న, సిబ్బంది పాల్గొన్నారు.

జీడీసీఎంఎస్ కార్యాలయంలో...

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని గుంటూరు జిల్లా కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ(జీడీసీఎంఎస్) చైర్‌పర్సన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి అన్నారు. కన్నావారితోటలోని జీడీసీఎంఎస్ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం నిర్వహించారు. ముందుగా కార్యాలయం ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జీడీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ డి.హరిగోపాలం, కార్యాలయం మేనేజర్ కె.శ్రీనివాసరావు, మదన్‌మోహన్, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై. షేక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బృందావన్ గార్డెన్స్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో సుమారు 200 మంది పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్లు వై. షేక్, డాక్టర్ షాషావలి, డాక్టర్ శివరామిరెడ్డి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ హరీష్, డాక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, మువ్వ సురేంద్రనాథ్‌రెడ్డి వైద్య సేవలను అందించారు.

మహానేతకు ఘన నివాళులు

పట్నంబజారు: పేద వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన మహోన్నత వ్యక్తి మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ చెప్పారు. వైఎస్సార్ వర్ధంతి పురస్కరించుకుని తాడిశెట్టి యూత్ ఆధ్వర్యంలో స్వామి థియేటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, పార్టీ సీఈసీ సభ్యుడు తాడిశెట్టి మురళీమోహన్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం వైఎస్సార్ కుటుంబం అహర్నిశలు పాటుపడుతోందన్నారు. మాట తప్పని, మడమ తిప్పని నైజం వైఎస్సార్ కుటుంబానికే దక్కుతోందన్నారు. కార్యక్రమంలో 52 డివిజన్ కార్పొరేటర్ శ్రీవల్లి, వైఎస్సార్‌సీపీ నేతలు ఆంజనేయులు, అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

లీగల్ విభాగం ఆధ్వర్యంలో..

మహానేత డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి పురస్కరించుకుని గుంటూరు జిల్లా లీగల్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ లీగల్ విభాగం రాష్ట్ర నాయకుడు పోలూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో అన్నదానాన్ని నిర్వహించారు. పార్టీ నాయకుడు స్టార్ మస్తాన్ ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని సాయిదీన జన సేవాసమితి పాఠశాలలో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు అనిల్, క్రాంతి, రమణారెడ్డి, రాజా, బాబూరావు, సూరిబాబు, నజీరా, సుబ్బారావు, సాంబశివరావు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

గుంటూరు ఎడ్యుకేషన్: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం పొన్నూరు జెడ్పీటీసీ కె. రమేష్ ఆధ్వర్యంలో కొత్తపేటలో పేదలకు అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మహానేత వైఎస్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం పేదలకు ఆహార పదార్థాల్ని వడ్డించారు. కార్యక్రమంలో వట్టిచెరుకూరు జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు

గుంటూరు మెడికల్: గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ గుంటూరు –1, 2 డిపో కమిటీల జిల్లా అధ్యక్షుడు వై.వి.రావు అధ్యక్షతన మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిమ్స్ సంస్థల అధినేత భీమనాథం భరత్‌రెడ్డి హాజరయ్యారు. కొల్లి శారద కూరగాయల హోల్ సేల్ మార్కెట్ ఎదురుగా గల వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకుడు చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు డీఎస్పీ రావు, ఎం.ఎస్.బాబు, కె.వి.ఎస్. నరసింహారావు, జిల్లా కార్యదర్శి జె.రావు, జిల్లా నాయకులు పి.వి.కృష్ణ, డి. సుబ్బారావు, గుంటూరు–1, 2 డిపో అధ్యక్ష, కార్యదర్శులు కె.ఎస్. రెడ్డి, రమేష్, పి.ఎస్. రావు, గుంటూరు వన్ డిపో నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లాంచస్టర్ రోడ్డులో అన్నదానం

డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నపు వేమారెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సిమ్స్ విద్యా సంస్థల డైరెక్టర్ భీమనాథం భరత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జాయింట్ సెక్రటరీ వాకా శ్రీనివాసరెడ్డి, బడే సుబ్బారెడ్డి, అన్నపురెడ్డి శాంతినారాయణరెడ్డి, వాకా రమణారెడ్డి, బద్దిరెడ్డి చంద్రశేఖర్, నరేంద్రరెడ్డి, సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం, నేతలు

గుంటూరు జీజీహెచ్‌లో...

దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం గుంటూరు జీజీహెచ్‌లో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మద్దు ప్రేమజ్యోతిబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ చింతలపూడి నాగేశ్వరరావు, పరిపాలనాధికారి పూసల శ్రీనివాస్, యూనియన్ నాయకులు కె.శివారెడ్డి, పి. సత్యనారాయణ, డి.సాంబశివరావు, బొట్టు శ్రీను, ఆనంద బాబు, ఆచంట శ్రీనివాస్, సునీల్, నర్సింగ్ సూపరింటెండెంట్ కె.ఆశా సజని పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన వైఎస్సార్

నెహ్రూనగర్: పారిశుద్ధ్య కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిదేనని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ యేటిగడ్డ వెంకటప్పారెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య పనివారం సంఘం ఆధ్వర్యంలో పాత గుంటూరులోని శానిటేషన్ కార్యాలయం వద్ద వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బత్తుల మరియన్న, భూపతి నరసింహారావు, భీమవరపు రమణ, నాంచారయ్య, ఏడుకొండలు, నాగేశ్వరరావు, యశోద, ధనమ్మ, అనురాధ, నరసింహారావు పాల్గొన్నారు.

అమృత హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని అమృత హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రైలుపేటలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా, మిర్చి యార్డ్ డైరెక్టర్ ఎం సతీష్, అమృత హాస్పిటల్ డాక్టర్ ఎం. వినోద్, వైఎస్సార్ సీపీ నేతలు బొందలపాటి ప్రసాద్, ఫరీఫ్, కోట నరేంద్ర, దుర్గాప్రసాద్, సత్యవతి పాల్గొన్నారు.

మాట తప్పని, మడమ తిప్పని నేత వైఎస్సార్

నెహ్రూనగర్: మాట తప్పని, మడమ తిప్పని నేత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన పాలన తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. దివంగత మహానేత వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం నగరంలోని 12, 18, 49, 56 డివిజన్లలో కార్పొరేటర్లు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వై.ఎస్.చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఖాజా మొహిద్దీన్ చిష్టి, నిమ్మల వెంకటరమణ, బోడపాటి ఉషారాణి, అయిశెట్టి కనకదుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు సాధు రాజేష్, రమేష్, కిశోర్, గులాం రసూల్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో కొలువైన వైఎస్సార్

పట్నంబజారు: ప్రజల గుండెల్లో దైవంగా కొలువైన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి కీర్తించారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో శనివారం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి దేశ, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్రవేసుకున్న మహా నాయకుడు వైయస్సార్ అని కొనియాడారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తన చివరి శ్వాస వరకు పాటు పడిన గొప్ప పరిపాలనాదక్షుడు వైఎస్ఆర్ అని అన్నారు. మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు. మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ సాగు నీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన అపర భగీరథుడు వైఎస్సార్ అని చెప్పారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ షేక్ సజీల, గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, పార్టీ నేతలు అంగడి శ్రీనివాసరావు, గులాం రసూల్, కాకి శ్రీను, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), రోషన్, చిష్టి, యక్కల మారుతి కోటిలింగారెడ్డి, స్మిత పద్మజ, డైరెక్టర్లు గనిక ఝాన్సీ, విజయమాధవి, ఖాజా, ప్రభు, షరీఫ్, పానుగంటి చైతన్య, స్టార్ మస్తాన్, డాక్టర్ వై. షేక్, డాక్టర్ రోజా, షేక్ ఫరియాజ్, మద్దుల రాజా, సోమి కమల్, కొరిటిపాటి ప్రేమ్, సింగు నరసింహారావు, బాలరాజు పాల్గొన్నారు.

యువ నారీస్‌హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గుంటూరు మెడికల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం యువ నారీస్‌హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీనగర్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీదద్దీన్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తానా, ఎమర్జన్సీ మెడిసిన్ వైద్యనిపుణులు డాక్టర్ బషీరుద్దీన్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాహుల్‌రెడ్డి వైద్య శిబిరంలో పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రూ.10లకే ఓపీ వైద్యసేవల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 51వ డివిజన్ ఇంచార్జ్ చెన్నుపాటి శ్రీనివాస్, రేఖ, హోప్‌విన్ హాస్పిటల్స్ మేనేజర్ పి. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యా ప్రదాత డాక్టర్ వైఎస్సార్

ఏఎన్‌యూ: పేద, అణగారిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత, సాంకేతిక విద్యను అందించిన విద్యా ప్రదాత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి అని వీసీ ఆచార్య పి. రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. యూనివర్సిటీలోని డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి వీసీ, యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, ఆచార్య జాన్సన్, ఆచార్య శ్రీనివాసరెడ్డి, సీడీసీ డీన్ ఆచార్య కె. మధుబాబు, పరీక్షల కో–ఆర్డినేటర్ ఆచార్య ఉదయకుమార్, సీఈ నరసారెడ్డి, వికాస అధ్యక్ష, కార్యదర్శులు అనిల్ కుమార్, శ్రీనివాసరావు, డాక్టర్ అబ్రహం లింకన్, పలువురు అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో..

యూనివర్సిటీలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జోనల్ ఇన్‌చార్జి వై. వెంకటప్పారెడ్డి, ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ప్రదీప్, జయప్రసాద్, డానీ, వెంకటేశ్వరరావు, సుబ్బారావు నాయకులు బాజీబాబు, ప్రభాకరరావు పాల్గొన్నారు.

పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి మహానేత కృషి




వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా

పట్నంబజారు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేశారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా చెప్పారు. మహానేత డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలోని ఆయన కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరిఫాతిమా మాట్లాడుతూ వైఎస్సార్ పాలన రాష్ట్రంలో అధ్యయనంగా సాగిందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్, 108 వంటి పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

- వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను ప్రారంభించారు. ఎమ్మెల్యే ముస్తఫా, నూరిఫాతిమా మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేసిన ఘనత డాక్టర్ వైఎస్సార్‌కే దక్కుతోందన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైద్యానికి ఎంతో ప్రాధాన్యత కల్పించి కోట్లాది రూపాయలు అందజేస్తున్నట్లు చెప్పారు. నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు.

పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

పాత గుంటూరు: గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు వై.వి. రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే షేక్ మహమ్మద్ ముస్తఫా పాల్గొన్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రవికాంత్, డిపో మేనేజర్లు రామకృష్ణ, అబ్దుల్ సలాం, బస్టాండ్ ఏటీఎం, అధికారులు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



జీజీహెచ్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్, జ్యోతిబాబు, సిబ్బంది



మున్సిపల్ కార్పొరేషన్‌లో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు